క్లుప్తంగా

నేడు 11వ వార్డులో ప్రచారం

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు పట్టణంలోని 11వ వార్డులో సోమవారం ప్రజాశీర్వాదం పేరుతో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించను న్నట్టు ఆ పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు ఆదివారం రాత్రి తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

రాజబాబు కుటుంబానికి మంత్రి వనిత పరామర్శ



సీహెచ్ పోతేపల్లిలో చెలికాని సుజాత చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు కుటుంబ సభ్యులను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పరామర్శించారు. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లిలో ఇటీవల రాజబాబు అన్నగారి భార్య అయిన చెలికాని సుజాత మరణించారు. ఈ నేపథ్యంలో మంత్రి వనిత ఆదివారం ఆ గ్రామం వెళ్లి సుజాత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజబాబు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ద్వారకాతిరుమల మండల కన్వీనర్ పి.వాసుబాబు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రెండు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నిడదవోలు: పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు కాట్రు వసంతరావు తండ్రి శ్రీరాములు (90) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు వెంటనే 20వ వార్డు ఎంపీ నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి శ్రీరాములు భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అలాగే స్థానిక నాలుగో వార్డులో వట్టిగళ్ల పాపాయమ్మ అనే మహిళ మృతి చెందింది. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండు కుటుంబాలకూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్ దాకే అనిల్‌కుమార్, గంగుల గోపియాదవ్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

నేడు కొవ్వూరులో విద్యుత్తు సరఫరాకు బ్రేక్

కొవ్వూరు: పట్టణంలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం ఆరు నుంచి ఎనిమిది గంటల వరకూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.వీరభద్రరావు ఆదివారం తెలిపారు. 11 కేవీ పరిధిలోని అన్ని ఫీడర్లకూ సరఫరా నిలిచిపోతుందన్నారు. గౌతమీనగర్, ఫ్యాక్టరీ రోడ్డు, మెయిన్ రోడ్డు, జూనియర్ కళాశాల రోడ్డు, శ్రీనివాసపురం, క్రిస్టియన్ పేట, రాజీవ్ కాలనీ తదితర ప్రాంతాల్లో సరఫరాకు ఆటంకం కలుగుతుందన్నారు.

నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు

నల్లజర్ల: మండలంలో 15 రైతు భరోసా కేంద్రాల ద్వారా సోమవారం నుంచి రబీ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. ఇందు కోసం ఇప్పటికే ఖాళీ గోనె సంచులను సిద్ధం చేసినట్టు చెప్పారు. బయట మార్కెట్‌లో ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు.

వైద్య ఉద్యోగుల ర్యాలీ

నల్లజర్ల: ప్రపంచ ఆరోగ్య దినోత్సవ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు వైద్య, ఆరోగ్య కార్యకర్తల కృషి, పట్టుదల ఎన లేనిది వైద్య, ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు జీవీవీ ప్రసాద్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లజర్లలో వైద్య, ఆరోగ్య కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ వద్ద నుంచి ఈ ర్యాలీ ప్రారంభమైంది. వైద్య,ఆరోగ్య శాఖ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

దుర్గేష్‌కు మద్దతుగా సోదరి, కుమార్తె ప్రచారం

పెరవలి: జనసేన, టీడీపీ, బీజేపీల కూటమి నిడదవోలు అసెంబ్లీ అభ్యర్థి కందుల దుర్గేష్ తరఫున ఆయన సోదరి అన్నపూర్ణ, కుమార్తె రంగప్రియ ఆదివారం మండలంలోని నడుపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. వారిద్దరూ మాట్లాడుతూ దుర్గేష్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. ప్రచారంలో కూటమి పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

మలకపల్లిలో కూటమి అభ్యర్థి ప్రచారం

తాళ్లపూడి: తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం మండలంలోని మలకపల్లి గ్రామంలో ప్రజాగళం యాత్ర పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమని రామకృష్ణ, జనసేన నాయకుడు టీవీ రామారావు, ఉప సర్పంచ్ రామారావు, కూటమి పార్టీల నాయకులు మద్దిపాటి ప్రకాశం, చెరుకూరి వెంకట్రావు, కాసాని చిట్టిబాబు, ఐతం మణికంఠ, నామన బూరయ్య, రామకృష్ణ, కలిశెట్టి సన్యాసి నాయుడు ప్రచారంలో పాల్గొన్నారు.

జగనన్న గెలుపు చారిత్రక అవసరం

- హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్
- అనంతపల్లి శివారు కృష్ణమ్మగూడెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం



అనంతపల్లి శివారు కృష్ణమ్మగూడెంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్



దేవరపల్లి మండలం యర్నగూడెం బీసీ నివాసిత ప్రాంతంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం

నల్లజర్ల: రాష్ట్రానికి అన్నివిధాలా మేలు జరగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిన చారిత్రక అవసరం ఉందని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత, ఆ పార్టీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులతో కలసి వారిద్దరూ ఆదివారం సాయంత్రం అనంతపల్లి శివారు కృష్ణమ్మ గూడెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. స్థానికులు వారికి ఘన స్వాగతం పలికారు. ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, బంక అప్పారావు, బళ్ల నాని, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రత్తి మురళీకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు జాజుల దుర్గారావు ఆధ్వర్యంలో ఇద్దరు అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఇద్దరూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులమతాలు, ప్రాంతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మరోపక్క నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతూ రాష్ట్రాభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, నాయకులు కారుమంచి రమేష్, వామిశెట్టి పావనీకుమారి, యడ్లపల్లి మార్త, చిడిపి చింతయ్య, పాపా నాగేశ్వరరావు, లైటింగ్ పండు, గొర్రెల సాంబశివనాయుడు, బుసనబోయిన వెంకటరమణ, గంగరాజు, బొట్టా సత్తిరాజు, పాకనాటి రాజేష్, ముమ్మిడి అప్పారావు, పదిలం వీరవెంకట సత్యనారాయణ, మద్దిపాటి ప్రసాద్, యువరాజు, చెల్లూరి శ్రీను, ముప్పిడి వెంకటరత్నం, గోతం కృష్ణాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యర్నగూడెం బీసీ ఏరియాలో డాక్టర్ గూడూరి ప్రచారం

దేవరపల్లి: ఐదేళ్ల పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసి సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో మరొక సారి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని యర్నగూడెం బీసీ ప్రాంతంలో ఆదివారం రాత్రి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి గత ఐదేళ్ల జగనన్న పాలనలో అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. మే నెల 13న జరగబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి పార్లమెంట్ సభ్యుడిగా తనను, ఎమ్మెల్యేగా తానేటి వనితను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, నాయకులు జొన్నకూటి విజయ్‌మోహన్ కుమార్, నరహరిశెట్టి సుధాకర్, పోతుల కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

త్యాజంపూడిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితకు మద్దతుగా దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 10 గంటల వరకూ వారంతా ప్రచారం చేశారు. మే 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తానేటి వనితను, రాజమహేంద్రవరం ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల గ్రామ సచివాయాల కన్వీనర్, ఉప సర్పంచ్ కుసులూరి వెంకట సతీష్, పార్టీ మండల రైతు విభాగం కన్వీనర్ పల్లి వెంకటరత్నారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సర్పంచ్ కుసులూరి స్వరూపరాణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుల కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభిమాన నేత ప్రచారానికి ఎనలేని ఆదరణ



నిడదవోలు ఏడో వార్డులో ఎన్నికల ప్రచారంలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడి ప్రచారం
- నిడదవోలు 7, 27 వార్డుల్లో బ్రహ్మరథం

నిడదవోలు: అభిమాన నేత ప్రచారానికి ప్రజాభిమానం వెల్లువెత్తింది. వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు ఆదివారం పట్టణంలోని 7, 27 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు, అభిమానులతో కలసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. గత ఐదేళ్లలో జగన్ అందించిన సుభిక్ష పాలన, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పిస్తే సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు మరిన్ని ప్రజాపకరమైన పనులు చేపడతామన్నారు. వైఎస్సార్ సీపీకి ఎందుకు ఓటు వేయాలో శ్రీనివాస్‌నాయుడు ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం జగనన్న అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించే కరపత్రాలు ప్రజలకు ఆయన అందజేశారు. భవిష్యత్తులో నిడదవోలు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ విజయం సాధించి జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. వైఎస్సార్ సీపీ తరఫున పోటీల్లో నిలిచిన తనకు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లకు ఫ్యాన్ గుర్తుపై ప్రజలంతా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛన్లు అందించామని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేక చంద్రబాబు అసూయతో అడ్డుకోవడంతో వృద్ధులు ఇబ్బందులు పడ్డారన్నారు.

ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముగండి కృపానందం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, కౌన్సిలర్లు మునుగండి మాణిక్యమాల, ఆకుల ముకుందరావు, కొత్తపల్లి సుప్రియ, పువ్వల రతీదేవి, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆరుగొల్లు వెంకటేశ్వరరావు, బిర్రె పార్వతి, నాయకులు గాజుల రంగారావు, గంగుల గోపి యాదవ్, ఉర్ల హరికృష్ణ, విస్సా గణేష్, మొదలవలస నాని, గుర్రం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- నందమూరులో విస్తృతంగా ఇంటింటా ప్రచారం



నందమూరులో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, పార్టీ శ్రేణులు

కొవ్వూరు: వివిధ సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకూ ఫలాలు అందిస్తున్న జగన్ సారథ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఆ పార్టీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. పార్టీ శ్రేణులతో కలసి మండలంలోని నందమూరు గ్రామంలో ఆదివారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రతి పేద వాడికీ మేలు చేకూరుతుందన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, పేదలందరికీ మేలు చేకూరాలన్నా వైఎస్సార్ సీపీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, స్థానిక నాయకులు మారిన రామకృష్ణ, పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, కౌన్సిలర్ కంఠ మణి రమేష్, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, సూర్ల నగేష్, మారిన సూర్యచంద్రం, యండపల్లి రాంబాబు, గోలి శ్రీనివాస్, మట్టా వెంకట్రావు, బొర్రా కృష్ణారావు, పార్టీ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, జొన్నకూటి రోహిణి కోమలి, బోడసింగి తులసి, బొందల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ప్రజాశీర్వాదం కావాలి



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

తాళ్లపూడి: సంక్షేమ పాలనకు దేవుని దయతో పాటు ప్రజాశీర్వాదం కూడా కావాలని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని బల్లిపాడు గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. గ్రామంలోని అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక నాయకులతో మాట్లాడారు. అనంతరం అక్కడి చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో తలారి వెంకట్రావు మాట్లాడుతూ నాయకులు వైఎస్సార్ సీపీ గెలుపునకు పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్ ఎల్లిన శివరామకృష్ణ, పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం.దమయంతి, నాయకులు కవల నాగేశ్వరరావు, ఇందుగుమిల్లి ప్రభాకర్, పసలపూడి కటాక్షం, సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ, జనసేన శ్రేణులు



యర్నగూడెంలో ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు



నిడదవోలు 27వ వార్డులో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే



అనంతపల్లి శివారు కృష్ణమ్మగూడెంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: టీడీపీ, జనసేన తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలను వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారి వెలగా నాగేశ్వరరావు, టీడీపీ నుంచి వింజే శుభాకర్, కందివలస శ్రీనివాస్, కుమర్తి ప్రసాద్, జగతి సత్యనారాయణ, జనసేన నాయకుడు కాట్నం సురేష్, పలువురు కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. మండలంలోని యర్నగూడెంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ వారందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

నిడదవోలులో 15 కుటుంబాలు..

నిడదవోలు: పట్టణంలోని 27వ వార్డుకు చెందిన 15 టీడీపీ, జనసేన కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆదివారం రాత్రి ఈ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారందరూ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరచడంతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై, ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరు నచ్చి తాము పార్టీలో చేరామని ఆ 15 కుటుంబాల వారూ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, వైస్ చైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, పాలా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపల్లి శివారు కృష్ణమ్మగూడెంలో ..

నల్లజర్ల: సామాజిక సాధికారిత సీఎం జగన్‌మోహన్ రెడ్డి ద్వారానే సాధ్యమన్న సంగతి గుర్తించాం. అందుకే టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు అనంతపల్లి శివారు కృష్ణమ్మగూడెంకు చెందిన ముచ్చనక్క ప్రసాద్, సుజాత, తాతారావు, శ్రీనివాసరావులతో పాటు పది మంది అన్నారు. వారందరికీ హోం మంత్రి తానేటి వనిత వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అదే గ్రామానికి చెందిన బొట్టా సూర్యచంద్రరావు మాట్లాడుతూ తన తల్లి మంగమ్మ అనారోగ్యం పాలైతే జగనన్న ఆరోగ్యశ్రీ ద్వారా రూ.3.5లక్షలు మంజూరు చేశారని అటువంటి వ్యక్తికి తాను ఈ ఎన్నికల్లో అండగా ఉండాలని నిర్ణయించి వైఎస్సార్ సీపీ చేరుతున్నట్టు చెప్పారు.

తండ్రి తరఫున కుమారుడి ప్రచారం



పెరవలి మండలం కాకరపర్రులో ఇంటింటా ప్రచారం చేస్తున్న వరుణ్ సాయి

పెరవలి: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 90 శాతం అమలు చేశారని, అలాంటి నాయకుడికి ఈ ఎన్నికల్లో మరోసారి అవకాశం ఇవ్వాలని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాస్ నాయుడి కుమారుడు వరుణ్‌సాయి కోరారు. మండలంలోని కాకరపర్రు గ్రామంలో ఆదివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గంలో కాకరపర్రును మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చేశామన్నారు. ఈ గ్రామాభివృద్ధికి రూ.30 కోట్లు వెచ్చించామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు చెర్ల శ్రీరామచంద్రమూర్తి, నామన అంజి, గుబ్బల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిడదవోలు వడ్డీల వీధిలో..

నిడదవోలు: ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడి కుమారుడు వరుణ్ సాయి పట్టణంలోని 7వ వార్డు వడ్డీల వీధిలో ఆదివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గంలో అవినీతి రహితంగా పారదర్శక పాలన అందించిన ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడిని అత్యధిక మెజార్టీతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, నాయకుడు కొత్తూరు శీను తదితరులు పాల్గొన్నారు.

మార్కొండపాడులో రాజీవ్‌కృష్ణ ప్రచారం



మార్కొండపాడులో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌కృష్ణ, నాయకులు, కార్యకర్తల ప్రచారం

చాగల్లు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ అన్నారు. మండలంలోని మార్కొండపాడులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం రాజీవ్‌కృష్ణ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రానున్న 30 రోజులూ కీలకమని, నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు గారపాటి విజయదుర్గ, శ్రీనివాస్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మట్టా వెంకట్రావు, కంకటాల శ్రీనివాస్, చిన్నం శేఖర్, పెదపాటి వెంకటరమణ, మట్టా శంకుతల, బొర్రా వెంకట్రావు, కంచుమర్తి రాములు, ఘంట నాగమణి, పెదపాటి గోవింద్ పాల్గొన్నారు.